క్లుప్తంగా

నాలుగు వాహనాలు సీజ్

ఖానాపూర్: పట్టణంలో శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టి.. సరైన పత్రాలు లేని నాలుగు వాహనాలను సీజ్ చేశామని ఎంవీఐ మహేందర్, ఏఎంవీఐ ముర్తుజా అలీ అన్నారు. వాహనదారులు నిబంధనలు పాటించకుంటే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. సీజ్ చేసిన వాహనాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఆశ్రమోన్నత పాఠశాల తనిఖీ

దస్తురాబాద్: మండలకేంద్రంలోని ఆశ్రమోన్నత పాఠశాలను శుక్రవారం తహసీల్దార్ విశ్వంబర్, ఎంఈవో గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వంటగది, భోజనం పరిశీలించారు. హెచ్ఎం చందు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

సోన్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గం

సోన్: మండలకేంద్రంలో ప్రెస్‌క్లబ్ మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షుడిగా అరుగుల పోశెట్టి, మండలాధ్యక్షుడిగా కొండ రవి, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల రాజేందర్, కోశాధికారిగా కూన శ్రీనివాస్, సభ్యులుగా దేవుల జయరాజ్, బొండ భోజన్న ఎన్నికయ్యారు. జిల్లా కోశాధికారి సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా.. నూతన కార్యవర్గాన్ని సభ్యులు సత్కరించారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత, బోధన్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఈ శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి పలు వురికి మందులు అందించారు. అంతకుముందు ఆవరణలో ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మొక్కలు నాటారు. హెచ్ఎం నరేందర్ రావు, కంటి వైద్యులు సనిత్‌కుమార్, దివ్య తదితరులు ఉన్నారు.

పామును పట్టేశాడు

నిర్మల్‌ఖిల్లా: జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఐటీఐ కళాశాల ఆవరణలో శుక్రవారం 10 అడుగుల జెర్రీపోతు పాము సంచరించడంతో సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. వెంటనే స్థానిక స్నేక్ క్యాచర్ గిరిగంటి వినీల్‌కు సమాచారం ఇవ్వగా ఆయన వచ్చి పామును పట్టేశాడు.



10 అడుగుల పాముతో వినీల్

స్కావెంజర్ల సమస్యలు పరిష్కరించాలి

కడెం: ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తించే స్కావెంజర్లు, వాచ్‌మెన్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని స్కావెంజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెంచాల సత్తెన్న అన్నారు. శుక్రవారం కడెం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఏళ్లుగా రూ.3 వేలకు పని చేస్తున్నామని.. రూ.8500 వేతనం చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. డేవిడ్ తదితరులున్నారు.

దేవుని దూడకు అంత్యక్రియలు

తానూరు(ముధోల్): మండలకేంద్రంలోని దక్షిణాముఖి హనుమాన్ ఆలయ దూడ హెచ్‌పీ పెట్రోల్‌బంక్ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందింది. గ్రామస్తులు దక్షిణాముఖి ఆలయ కమిటీ సభ్యులు దూడకు సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. విఠల్, ఆలయ కమిటీ అధ్యక్షుడు శంకర్, బాయమొల్ల పోతన్నయాదవ్, సందురీ బాబు, గంగాధర్, పెద్దన్న, రవి, సాయి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

తానూరు(ముధోల్): ముధోల్ మండలం బ్రాహ్మణగాం గ్రామాన్ని శుక్రవారం జగిత్యాలలోని పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు సందర్శించారు. పీఆర్ఏ (పార్టిసిపేటరి రూరల్ అప్రైసల్) కార్యక్రమంలో భాగంగా గ్రామాభివృద్ధి, వనరుల స్థితిగతులు, వ్యవసాయ పద్ధతులపై అధ్యయనం చేశారు. అనంతరం రైతువేదికలో ముధోల్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కార్తీక్, ఏఈఓ సాయిప్రసాద్, గ్రామ రైతులు రాంరెడ్డి, సాయి, రఘునాథ్ తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. సోషియో ఎకనామిక్ మ్యాపింగ్, వలయ చార్ట్, సీజనల్ క్యాలెండర్, టైమ్ లైన్ పద్ధతులను తెలుసుకున్నారు.

లోకేశ్వరం: మండలకేంద్రంలోని ఎస్సారెస్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఓ చేను వద్దకు వెళ్లి పంటల విధానం తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ గంగయ్య, కరస్పాండెంట్ పులి రమేశ్, రవి, సునీత, శృతి ఉన్నారు.

బీజేపీలో చేరిక

లోకేశ్వరం: మండలంలోని అర్లి, గొడిసెరా గ్రామాల బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీలో చేరగా వారికి ఎమ్మెల్యే రామారావు పటేల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కారగిరి గంగాధర్, గోపిడి రమణారెడ్డి 100 మంది పార్టీలో చేరారు. బీజేపీ కన్వీనర్ సాయన్న, శ్రీధర్, చిన్నారావు, రాజేశ్‌బాబు, జయసాగర్‌రావు ఉన్నారు.

గుంతల రోడ్డుతో కష్టాలు

- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు

తానూరు: మండలంలోని ముధోల్ ఎక్స్‌రోడ్డు నుంచి దాగాం గ్రామం వరకు రెండు కిలోమీటర్ల మేర ఉన్న మట్టిరోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ఈ మార్గంలో వెళ్లే హంగిర్గా, దాగాం గ్రామాల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు సైతం అదుపుతప్పి కిందపడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డుపై వెళ్లలేని పరిస్థితి నెలకొంది. బీటీ రోడ్డు నిర్మించి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.



గుంతలతో బురదమయంగా దాగాం రోడ్డు

అర్హులందరికీ రేషన్‌కార్డులు

లోకేశ్వరం: అర్హులందరికీ రేషన్‌కార్డులు అందేలా చూస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతువేదికలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలానికి 880 రేషన్‌కార్డులు కొత్తవి మంజూరైనట్లు పేర్కొన్నారు. అర్లి–గొడిసెరా, నర్సింహనగర్ తండాల్లో గ్రామ పంచాయతీ భవనాలకు ఉపాధి నిధులు రూ.20లక్షలు మంజూరవగా ఎమ్మెల్యే పనులకు భూమిపూజ చేశారు. డీఎస్‌వో రాజేందర్, మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్‌గౌడ్, తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఎంపీడీవో వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, బీజేపీ కన్వీనర్ సాయన్న, రాజేశ్‌బాబు తదితరులున్నారు.

ప్రొటోకాల్ పాటించలేదని బైఠాయింపు

రేషన్‌కార్డుల పంపిణీ సమయంలో తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ ప్రొటోకాల్ పాటించలేదని పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి వేదిక ముందు బైఠాయించారు. మమ్మల్ని చిన్నచూపు చూస్తున్న తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ నచ్చజెప్పడంతో వారు నిరసన విరమించి వేదికపైకి వచ్చారు.



రేషన్‌కార్డు అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు

తాజా ఆహారం, కాచి చల్లార్చిన నీటినే తీసుకోవాలి

- నిల్వనీరు, దోమలతో రోగాలు
- వారంలో రెండు రోజులు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి
- జెడ్పీ సీఈవో గోవింద్, డీపీవో శ్రీనివాస్

సోన్: ప్రజలు రోగాల బారిన పడకుండా తాజా ఆహారం, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, జెడ్పీ సీఈవో గోవింద్, డీపీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో డెంగీ వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ నిల్వనీరు, దోమలతో వ్యాధులు ప్రబలుతాయని.. వారంలో రెండు రోజులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ తీయించారు. ఎంపీడీవో సురేశ్, ఎంపీఓ ఖలీల్ హైమద్, ఈజీఎస్ ఏపీవో మంజుల, ఐకేపీ ఏపీఎం గంగామణి, సూపర్‌వైజర్ జ్యోతి, హెచ్ఎం ఆరాధన, కార్యదర్శి లక్ష్మణ్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: ప్రతి గ్రామంలో పారిశుధ్యం, సీజనల్ వ్యాధుల నివారణ, డ్రైడే, కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావు సిబ్బందికి సూచించారు. మండలకేంద్రంలో అవగాహన ర్యాలీ తీసి బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ జవాద్, ఎంపీఓ అజీజ్‌ఖాన్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణమోహన్ గౌడ్, అధ్యాపకులు, కార్యదర్శులు, ఏఎన్ఎంలు తదితరులు ఉన్నారు.

మామడ: మండలకేంద్రంలో శాఖల అధికారులు, సిబ్బంది, సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ తీశారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, వైద్యసిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

కుభీర్: దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కుభీర్‌లో ర్యాలీ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి శంకర్, ఎంపీడీవో సాగర్‌రెడ్డి, వైద్యాధికారి విజయ్, ఎంపీవో మోహన్‌సింగ్, ఈవో గౌతమ్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



సోన్‌లో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ తీస్తున్న డీపీవో శ్రీనివాస్, సీఈవో గోవింద్, సిబ్బంది

నిర్మల్: నర్సాపూర్(జి)లో స్వచ్ఛదనం- పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రై డే సందర్భంగా నిల్వ నీటిని పారబోయించారు. పెద్ద హనుమాన్ ఆలయ ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించారు. ఎంపీడీవో పుష్పలత, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీఎం సునంద, రాథోడ్ కైలాస్ ఉన్నారు.

కడెం: కడెంలో సీజనల్ వ్యాధులపై వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో అరుణ, పీహెచ్‌సీ వైద్యాధికారి శివ కుమార్, ఎంపీవో కవిరాజు, వైద్య, పంచాయతీరాజ్, ఈజీఎస్, ఐకేపీ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండల కేంద్రంలో నిల్వనీటిని పారబోయించారు. డెంగీ నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అల్లాడి వనజ, వైద్యురాలు శృతి రెడ్డి, ఎంపీవో ఎంఏ రహీంఖాన్, ఏపీవో నవీన్ కుమార్, కార్యదర్శి రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

బాసర: మండలవ్యాప్తంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ పవన్‌చంద్ర, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో గంగాసింగ్, కార్యదర్శి ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో ఆరోగ్య, పంచాయతీ సిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి గాయత్రి, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



కడెంలో ర్యాలీ తీస్తున్న అధికారులు

తానూరు: మండలకేంద్రంలో వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో నసీరొద్దీన్, సూపర్‌వైజర్ అబ్దుల్ కాసీం తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా వైద్యపరీక్షలు..

లక్ష్మణచాంద: మండలంలోని చింతల్‌చాంద గ్రామంలో అసంక్రమిత వ్యాధులపై ఎంఎల్‌హెచ్‌పీ రాణా ప్రతాప్‌రెడ్డి అవగాహన కల్పించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రత్యూష ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పరీక్షలు చేశారు. వ్యాధిగ్రస్తులకు మందులు అందించి వివరాలు నమోదు చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు శివకృష్ణగౌడ్, ఆరోగ్య కార్యకర్తలు, వనజ, కల్యాణి, ఆశాలు సునీత, వనిత, అనురాధ, పోసవ్వ పాల్గొన్నారు.

ఖానాపూర్: డ్రైడేలో భాగంగా మండలంలోని మస్కాపూర్ గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో సునీత, ఎంపీవో రత్నాకర్‌రావు, జయలలిత తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం హరిజనవాడలో నిల్వనీటిని పారబోయించారు. వైద్యాధికారి నాగరాజు, ఎంపీవో రమేశ్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ లలిత, కార్యదర్శి రాజశేఖర్, రతిలాల్, సిబ్బంది పాల్గొన్నారు.



కుభీర్‌లో..



సారంగపూర్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు



బాసర బస్టాండ్ వద్ద..

లోకేశ్వరం: మండలకేంద్రంలో అధికారులు వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో వెంకటరమేశ్, ఎంపీవో సోలామన్‌రాజ్, ఏపీఎం మల్లేశ్ సిబ్బంది ఉన్నారు.

మామడ: మండలంలోని అనంతపేట్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. 88 మందికి వైద్య పరీక్షలు చేసి.. జ్వరంతో బాధపడుతున్న 13 మంది రక్తన మూనాలు సేకరించారు. మండల ప్రత్యేకాధికారి రాజనర్సయ్య, ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, మామడ పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక, ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ రవి, ఏఎన్ఎం గంగామణి ఉన్నారు.

బడిలో నిర్మాణాలు తొలగించాలి

కుభీర్: మండలంలోని సాయినగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఎంఈవో రాజులదేవి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. డీఈవో ఆదేశాలపై శుక్రవారం పాఠశాలకు వెళ్లి నిర్మాణాలు చేపట్టిన వారికి పలు సూచనలు చేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రం బాలాజీవాడలోని అలివేలు మంగ దేవస్థానంలో ఈనెల 27న శ్రీ మహా చక్ర సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు యాగ సమితి సభ్యుడు ఆమెడ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఆలయ వ్యవస్థాపకులు ధనవాలతో కలిసి హోమ కరపత్రాలు ఆవిష్కరించారు. హోమం టీకే వీ రామ కన్నన్ స్వామి పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యజ్ఞంలో పాల్గొనేవారు 970 54 89712 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

మృతదేహం తీసుకొస్తాం

దస్తురాబాద్: ఉపాధి కోసం ఉజ్బెకిస్థాన్ దేశం వెళ్లి అక్కడ గుండెపోటుతో మరణించిన సంఘ సురేశ్ (35) కుటుంబసభ్యులను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ నియమిత ఎన్ఆర్ఐ అడ్వైజర్ కమిటీ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎస్.పరికిపండ్ల, నరేశ్, రాజేశ్, గ్రామపెద్దలు తదితరులు ఉన్నారు.

మండల కార్యవర్గం

కుంటాల: మండల ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండలకేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా చింత గంగాధర్, ఉపాధ్యక్షుడిగా నాట్యపు సాయి, కోశాధికారిగా దాసరి శ్రావణ్ ఎన్నికయ్యారు. జిల్లా ప్రచార కార్యదర్శి మేకల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుడు సంతోష్ పాల్గొన్నారు.

‘డబుల్’ ఇళ్లపై విచారణ ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..

ఖానాపూర్: పట్టణంలోని కుమురంభీం చౌరస్తాలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను అనర్హులకు కేటాయించారని అర్హులైన బాధితులు ఆందోళనలు చేపట్టి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఈనెల 16న సాక్షిలో ‘కలగానే డబుల్ ఇళ్లు’శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు శుక్రవారం అధికారులు ఇళ్ల వద్దకు వచ్చి విచారణ చేపట్టారు. నిర్మల్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయ అధికారులు బృందాలుగా ఏర్పడి వార్డుల వారీగా విచారణ చేశారు. ఫిర్యాదు జాబితాలో ఉన్న మూడో వార్డు పరిధిలోని 9 మంది లబ్ధిదారులతోపాటు 8వ వార్డు పరిధి 23 మంది లబ్ధిదారుల జాబితాపై సర్వే చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి ఆధార్, కుటుంబసభ్యుల వివరాలు, ఆస్తులు, వాహనాల వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వే నివేదికను కలెక్టర్‌కు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. సర్వే నిర్వహించిన వారిలో నిర్మల్‌అర్బన్ తహసీల్దార్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐలు వెంకటరమణ, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



విచారణ చేస్తున్న అధికారులు

శాంతిభద్రతల రక్షణకు సహకరించాలి

భైంసాటౌన్: పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాహుల్‌నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్(కార్డన్ సెర్చ్) నిర్వహించారు. ఈసందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 85 బైక్‌లు, ఆటో, కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని.. అపరిచితుల నుంచి వచ్చే మెసేజ్‌లు, కాల్స్‌కు స్పందించవద్దన్నారు. అపరిచితులకు ఇళ్లు అద్దెకు ఇవ్వవద్దని..ఆధార్, చిరునామా, సంబంధిత వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. నేరాల నియంత్రణకు వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ గోపీనాథ్, ఎస్సై నవనీత్‌రెడ్డి, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎస్పీ అవినాష్‌కుమార్

వర్షానికి కూలిన చెట్టు, స్తంభం



కిందపడిన విద్యుత్ స్తంభం



రోడ్డుపై పడిన చెట్టు

- పలువురికి తప్పిన ముప్పు

భైంసాటౌన్: పట్టణంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి నర్సింహానగర్ వెళ్లే మార్గంలో జీడీఆర్ ఆస్పత్రి సమీపంలో ఓ చెట్టు కూలింది. దీంతోపాటు విద్యుత్ స్తంభం సైతం నేలకొరిగింది. దీంతో కాలనీలో విద్యుత్ సరఫరా నిలిచిపోగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. స్పందించిన మున్సిపల్ సిబ్బంది చెట్టును తొలగించగా, విద్యుత్ సిబ్బంది మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. శుక్రవారం సైతం వర్షం కురిసింది. ఎగువన కురిసిన వర్షానికి స్థానిక గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి 324 క్యూసెక్కుల వరద చేరింది. ప్రాజెక్టులో ప్రస్తుతం 0.568 టీఎంసీల నీటి నిల్వ ఉంది.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఖానాపూర్: తమ సమస్యలను ప్రభుత్వం వెటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ మండలాధ్యక్షురాలు లక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. తమ డిమాండ్ల సాధనకు ఈనెల 28న కలెక్టరేట్ ముట్టడి, ఆగస్టు 6న ఛలో హైదరాబాద్‌ను కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు మంజుల, లక్ష్మి, సత్తవ్వ, లింగవ్వ, రాజేశ్వరి, మంగ, పద్మ తదితరులు ఉన్నారు.

నిర్మల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నర్సాపూర్ (జి) మండల మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షురాలు రాజవ్వ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

బాలుడిని కలిసిన బీజేపీ నేతలు

నిర్మల్: ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ 2022లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రజాసంగ్రామయాత్ర చేపట్టారు. అదే ఏడాది డిసెంబర్2న నర్సాపూర్(జి) మండలం నందన్ లో పర్యటించారు. ఆ సమయంలో గ్రామానికి చెందిన గుమ్ముల రాంచరణ్ అనే బాలుడు నడుచుకుంటూ సర్కారు బడికి వెళ్లడం గమనించాడు. ఇలాంటి విద్యార్థులకు ఏదైనా చేయాలని అనుకొని ఇటీవల కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థులకు మోదీ కానుక పేరిట 20వేల సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య బాలుడు రాంచరణ్‌ను కలిసి మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్, హన్మాండ్లు, దయాకర్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులతో పుస్తకాలు చదివించాలి

నిర్మల్‌రూరల్: విద్యార్థులతో నిత్యం పుస్తకాలు చదివించి లైబ్రరీ పీరియడ్ సద్వి నియోగం అయ్యేలా చూడాలని డీఈఓ రామారావు.. ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ పీరియడ్‌ను, విద్యార్థుల ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నరసయ్య, హెచ్ఎం సుభాశ్, ఉపాధ్యాయులు పరమేశ్వర్ పాల్గొన్నారు.



పుస్తకం చదివిస్తున్న డీఈఓ రామారావు

స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధమవ్వాలి

సోన్: స్థానికసంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మార రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో మండలంలోని కార్యకర్తలతో వర్క్‌షాప్ నిర్వహించారు. మాజీ ఎంపీపీ సరికెల గంగన్న ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సాగర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేష్, నాయకులు అశోక్, నాగయ్య, గడ్డం నర్సయ్య, గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కుభీర్: రాబోయే స్థానికసంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధమవ్వాలని బీజేపీ మండలాధ్యక్షుడు దత్తాత్రి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో బీజేపీ కార్యకర్తల కార్యశాల నిర్వహించారు. సమావేశంలో వైద్యనాథ్, రోహిత్, నాగేశ్, గంగాశేఖర్, వెంకటస్వామి, సాయినాథ్, గులాబ్ ఉన్నారు.



కుభీర్‌లో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు దత్తాత్రి

కమీషన్ల కోసమే ‘ఏలేటి’ ఆరాటం

- నియోజకవర్గంలో రూపాయి పని చేయలేదు
- నిర్మల్ ఎమ్మెల్యేపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: కాంట్రాక్టర్ల కమీషన్ల కోసమే నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరాట పడుతున్నాడని.. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో రూపాయి పని చేయలేదని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నెలలో ఒక్కసారి నిర్మల్‌లో ఉంటూ మంత్లీ ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. నిర్మల్ ప్రజల మీద ఆయనకు పట్టింపు లేదని.. గతంలో మంజూరైన పనులు నిలిపివేస్తూ అభివృద్ధి నిరోధకుడిగా మారారని ధ్వజమెత్తారు.

ఫ్యాక్టరీ అడ్డుకుంటున్నాడు..

నిర్మల్ నియోజకవర్గానికి తాను ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ తీసుకొస్తే.. రూ.5 కోట్లు ఇవ్వాలని కాంట్రాక్టర్‌ను డిమాండ్ చేశాడన్నారు. డబ్బు ఇవ్వడం కుదరదనడంతో ఫ్యాక్టరీ పనులను ఎమ్మెల్యే అడ్డుకుంటున్నాడని పేర్కొన్నారు. ఫ్యాక్టరీతో జిల్లాలోని 3,500 మంది రైతులకు, నిరుద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు నిర్మల్‌కు మెడికల్ కళాశాల భవనాల కోసం 20 ఎకరాలు, రూ.125 కోట్ల నిధులు కేటాయిస్తే.. కమీషన్ ఇచ్చేవరకు పనులు చేయనివ్వనని కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి వేధిస్తున్నాడని పేర్కొన్నారు. నర్సింగ్ కాలేజీకి టెండర్ పూర్తయినా కాంట్రాక్టర్ కమీషన్ ఇవ్వడం లేదని పనులు చేయడం లేదన్నారు. పేపర్లకే పరిమితం అవుతున్న రైల్వే లైన్‌కు డీపీఆర్ తీసుకురావాలని సూచించారు. సమావేశంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ రఘునందన్‌రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ధర్మాజీ గారి రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి, అప్పాల మహేశ్, పాకాల ఫౌండేషన్ చైర్మన్ రాంచందర్ , అధికారి విజయ్, నాలం శ్రీనివాస్, మంచాల శ్రీకాంత్ యాదవ్ ,రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి